ప్రాక్టికల్స్‌ను పరిశీలిస్తున్న ప్రిన్సిపల్

ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రారంభం

ప్రజాశక్తి-కలకడ

మండల కేంద్రమైన కలకడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ ప్రారంభించినట్లు ప్రిన్సిపల్ ఎం.రమణయ్య తెలిపారు. మండలంలోని మోడల్ కళాశాల, సాయి జూనియర్, కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న బైపిసి, ఎంపిసి విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్నట్లు అని తెలిపారు. ఈనెల 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరుగు ప్రాక్టికల్స్ కు మూడు కళాశాల నుంచి 82 మంది విద్యార్థులు ప్రాక్టికల్స్ లో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రాక్టికల్స్ ను కట్టుదిట్టమైన చర్యల మధ్య నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం జరుగుతున్న ప్రాక్టిక ల్స్‌ను జిల్లా డిఐఇఒ కృష్ణయ్య తనిఖీలు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ రమణయ్య తెలిపారు.

గ్రామీణ సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

కేంద్ర కార్మిక,రైతు,వ్యవసాయ సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 16న జరిగే గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మె ను జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. ఆదివారం భారత్ బంద్-పారిశ్రామిక సమ్మె గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలు రైతుల పాలిట ఉరితాడులుగా మారి ఐదేళ్లలో మూడు లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు. జిఎస్‌టి వల్ల ప్రతిరోజూ ధరలు పెరుగు తున్నాయని, నిత్యవసర వస్తువులు ధరలు సామాన్యులకు అందుబాటులో లేని కారణంగా పౌష్టికాహారం లోపంచి ఆకలి చావులు పెరిగాయని తెలిపారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, పంట రుణాలు పంట నష్టం, ఇన్సూరెన్స్ కల్పిం చాలని, వ్యవసాయ కార్మికులకు ఉపాధి పథకాన్ని 200 రోజులకు పెంచి, రోజు వేతనం రూ.600కు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎటియుసి నాయకులు సలీంబాషా, తంబయ్యశెట్టి,రఘునాథ్, రెడ్డప్ప పాల్గొన్నారు.

వైఎస్ షర్మిలను కలిసిన శ్రీకాంత్

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

షర్మిలతో శ్రీకాంత్

చిత్తూరు జిల్లా, నగిరిలో జరిగిన రచ్చ బండ సమావేశంలో ఎపి పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిలను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ బోయిన శ్రీకాంత్‌ను కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గము లోని ప్రధాన సమస్యలు అయిన రైల్వే అండర్ బ్రిడ్జి, అనంతరాజు పేట వద్ద చాలా సంవత్సరాల నుంచి మూత పడిన వున్న అప్ప జ్యూస్ ఫ్యాక్టరీ, కోడూరు-వెంకటగిరి బైపాస్ రోడ్డు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కోడూరు-చిట్వేలి రోడ్డు విస్తరణ అంశాలపై ఆమెతో చర్చించినట్లు తెలిపారు. ప్రజా సమస్యలు పైన పోరాటాలు చేస్తూ నిరంతరం ప్రజలతో కలిసి ఉండాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్‌కు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి చేయాలని తెలిపారు.కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర భవిష్యత్తు బాగుపడుతుందని అన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయండి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామి రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం మండల పరిధిలోని పి.బొమ్మేపల్లి, ఒంటిమిద్దె, బి.ఆర్.కొట్టాల గ్రామానికి చెందిన 50 కుటుంబాలు రాజారెడ్డి (రాజశేఖర్‌రెడ్డి) సమక్షంలో భూపేష్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ మీ చేరికతో గ్రామంలోనే కాక జమ్మలమడుగు టిడిపికే బలం చేకూరిందన్నారు. పార్టీ అభివృద్ధి చెందాలంటే ఈ రెండు నెలలు కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. టిడిపి, దేవగుడి కుటుంబం అండగా ఉంటుందని ఆయన తెలిపారు. పార్టీలో చేరిన వారు బుర్ర హరినాథ్‌రెడ్డి, ఉప్పులూరు చౌరెడ్డి, నారాయణరెడ్డి, రామ్మోహన్, గోపాల్, భానుప్రసాద్, చౌడయ్య, పెద్ద చౌడయ్య, మోహన్‌రెడ్డి, ఎల్లారెడ్డి, బాబుల్‌రెడ్డి, రాంప్రసాద్‌రెడ్డి, అంకన్న, మధు, బి.ఆర్ కొట్టాల రాంబాబు, రసూల్ నాయక్‌తోపాటు మరో 30 మంది ఉన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి, దేవగుడి యూత్, కిరణ్ రాయల్, పొన్నతోట బ్రదర్స్, డాక్టర్ హనుమంతు పాల్గొన్నారు.

చంద్రబాబు పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)

వైసిపి ప్రభుత్వం సంక్షేమం మీద ఖర్చు చేసిన డబ్బులు సమానంగా అభివృద్ధి మీద ఖర్చు చేసుంటే రాష్ట్రాభివృద్ధి చెందేదని ప్రొద్దుటూరు టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ జివి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సతీమణి మౌనిక రెడ్డి, సోదరి హరితరెడ్డి తెలిపారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం వారు పర్యటించారు. కార్యక్రమలో సునీల్‌కుమార్, ఇట్టే చౌడమ్మా, ఇట్టే సుజాత, గంజికుంట ఆంజనేయులు, సుబ్బరాయుడు, పల్లా లక్ష్మీదేవి, పాణ్యం సుబ్బరాయుడు, రాఘవ, శూలం శివప్రసాద్, నరసింహ, పట్నం మాబాషా, గగ్గుటూరి గౌస్ మొద్దీన్, గోపవరం ద్వారకానగర్ సుధాకర్ యాదవ్, మార్తల ప్రతాప్‌రెడ్డి, ఉక్కు సైనికులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలం పరిధిలోని ఆంజనేయ కొట్టాల పంచాయతీ కొత్త పుల్లూరు ఎస్సీ కాలనీ, ఎస్టీ కాలనీలో ఆదివారం వైసిపి నుంచి శీలం చెన్నయ్య. మీసాల నాగరాజు. శీలం శివ. శీలం బాబ్జి, మీసాల శివశంకం, మీసాల నాగ సుబ్బయ్య, మీసాల నవీన్, పెద్దరామయ్య, సుబ్బరాయుడు, బుజ్జి రామ్మోహన్, బలరాం వారి అనుచర వర్గానికి చెందిన 60 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. మైదుకూరు టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్, పార్టీ మండల ఇన్‌ఛార్జి తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జి పందిటి మల్హోత్రా, టిడిపి సీనియర్ నేత సందుల నాగశివారెడ్డి, ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, భూమయపల్లె సర్పంచ్ కొంగాని వెంకట సుబ్బయ్య యాదవ్, చెన్నముక్కపల్లె నాయకులు నరసింహులు యాదవ్, తుట్టే రాము యాదవ్, ఐ టిడిపి మండల అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి, పత్తూరు ఉప సర్పంచ్ ముత్తూరు రమణ, క్లస్టర్ ఇన్‌ఛార్జి సుబ్బయ్య వీరయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

మండల పరిధిలోని శ్రీవెంకటేశ్వర పశువైద్య కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్ట్ ఉద్యోగి రాజేష్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. పదేళ్ల నుంచి విధులు నిర్వహిస్తున్నామన్నారు. తమ ఉద్యోగ భద్రతకు ప్రభుత్వానికి అనేక రూపాల్లో విన్నవించుకున్నామన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కనీస వేతనం చెల్లించాలని, సకాలంలో జీతాలివ్వాలని ఆయన కోరారు. సాధారణ, ప్రసూతి సెలవులు కల్పించాలన్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని మేకల బాలాయపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శుద్ధి నీటి కేంద్రాన్ని ఆదివారం జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. శుద్ధి నీటి కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి బాలయ్య, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఓటు మన ప్రాథమిక హక్కు :'కస్తూరి'

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

మాట్లాడుతున్న కస్తూరి విశ్వనాథనాయుడు

ఓటు మన ప్రాథమిక హక్కు అని టిడిపి ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనాథనాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో యువ ఓటర్లకు చైతన్య సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా విశ్వనాథనాయుడు మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటర్ల జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో సరి చూసుకోవాలని సూచించారు. ఓటు మన జన్మహక్కు ఖచ్చితంగా ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే మంచి నాయకుడిని ఎన్నుకోవాలని అన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, నూతన పరిశ్రమలు తీసుకువచ్చే నాయకుడిని ఎన్నుకుందామని అన్నారు. రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టే రాజకీయ నాయకులు మనకు వద్దని, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కృషి చేసే నాయకుడిని ముఖ్యమంత్రి చేసుకుందామని పిలుపునిచ్చారు.18 సంవత్సరాలు నిండిన యువత ఓటు నమోదు చేసుకోవాలని, వారు వెంటనే నమోదు చేసుకునే లాగా మేము సహకరిస్తామని ఓటే మన ఆయుధమని అన్నారు. ఎమ్మెల్యేలు ఎన్నుకుంటే మన ప్రాంతం మంచిగా అభివృద్ధి చెందుతుందని మనకోసం మన భవిష్యత్తు కోసం ఆలోచించే నాయకుడిని ఎన్నుకోవాలని నాయకుడి చరిత్రను నిశితంగా గమనించాలని వారు అన్నారు. చరిత్రహీనులను అసెంబ్లీలకు పంపిస్తే రాష్ట్రం సర్వనాశనం అవుతుందని మన భవిష్యత్తు అంధకారం అవుతుందని అన్నారు. సమావేశంలో తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి :ఎస్ఐ

వాహనదారులకు పలు సూచనలు ఇస్తున్న ఎస్ఐ రఘురాం

ప్రజాశక్తి-పుల్లంపేట

సురక్షితమైన డ్రైవింగ్ మనందరి బాధ్యతని, వేగం కన్నా ప్రాణం మిన్న అని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఎస్ఐ రఘురాం సూచించారు. ట్రాఫిక్ సమస్యలు వాహనాలను డ్రైవింగ్ చేయుట తదితర అంశాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పి ఆదేశానుసారం ట్రాఫిక్ ఆంక్షలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని పేర్కొన్నారు. అతివేగం మీ కుటుంబాన్ని కబలిస్తుందని క్షణికావేశంలో అవగాహన లోపంతో అతివేగంగా వాహనాలను నడపడం వల్ల ఎన్నో కుటుంబాలు నడిరోడ్డున పడ్డారని తెలిపారు. అతివేగాన్ని నియంత్రించుకుని ఒక్క క్షణం ఆలస్యం అయినంత మాత్రాన మించిపోయేది ఏమి ఉండదని అన్నారు. ఇప్పటివరకు జరిగిన రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందిన వారిలో అతి వేగం, హెల్మెట్ ధరించకపోవడం వల్లనే ఎక్కువ సంఘటనలు జరిగినట్లు వాహనదారులకు సూచించారు. ప్రమాదానికి భద్రతకు నడుమ ఒకే ఒక్క క్షణం అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. వాహన దారులు సరైన అనుమతి పత్రాలు లేకుండా వాహనాలు నడుపుట, మొబైల్ డ్రైవింగ్, ట్రిబుల్ డ్రైవింగ్, అతివేగంగా డ్రైవింగ్ చేయుట, హెల్మెట్ రహిత డ్రైవింగ్ తదితర వాహనాలను గుర్తించి వారికి అవగాహన కల్పించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా వాహనాలను రోడ్లపై అడ్డదిడ్డంగా పెట్టిన నిషేధిత అధిక శబ్దాన్ని కలిగించే హారన్ ఉపయోగించినా అట్టి వారిపై ఎంవి యాక్టివ్ ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీపై ఆధారపడిన మీ కుటుంబ సభ్యులను ఒక్క క్షణం గుర్తు చేసుకుంటూ మద్యం సేవించి వాహనాలు నడిపే విధానానికి స్వస్తి పలకాలని పేర్కొ న్నారు. తల్లి దండ్రులు మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహన డ్రైవింగ్ చేయిం చరాదని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి పోలీస్ కేసుల బారిన పడవ ద్దని వాహనదారులకు సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తిగత దూషణలు తగవు : టిడిపి

ప్రజాశక్తి - వేంపల్లె

విలేకరులతో మాట్లాడుతున్న మహమ్మద్ షబ్బీర్

టిడిపి నేత ఆర్.శ్రీనివాసరెడ్డి కుటుంబంపై వ్యక్తిగత దూషణలు చేయడం వైసిపి నేత అహమ్మద్ బాషాకు తగదని టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పూల అల్లాబకష్ పేర్కొన్నారు. ఆదివారం వేంపల్లెలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఆర్ఆర్ కుటుంబం ఎలాంటిదో జిల్లా ప్రజలు తెలుసునని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పదవి చేపట్టి కూడా ముస్లిం మైనార్టీలకు అంజాద్‌బాషా ఎలాంటి సహాయం, అభివృద్ధి కోసం పని చేయలేదని విమర్శించారు. ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా సోదరుడు అహమ్మద్ బాషా అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఏక వచనంతో శ్రీనువాసరెడ్డి, మాధవిపై మాట్లాడడం భావ్యం కాదన్నారు. రాబోవు కాలంలో పూర్తిగా ఇబ్బందులు పడుతారని వారు వైసిపి నాయకులను హెచ్చరించారు. ఆర్ఆర్ కుటుంబంపై చేసిన వ్యక్తి గత దూషణలను మన్నించమని కోరుకొంటే మీకు విలువలు ఉంటాయని సూచించారు. ముస్లింలు టిడిపి వైపే ఉన్నారని తెలిపారు. సమావేశంలో టిడిపి నాయకులు ఇలియాస్, పీరా సాహెబ్, మహబూబ్ షరీఫ్ అల్లాబకష్, డాక్టర్ కరీముల్లా, వెల్డింగ్ బాషా, అబ్దుల్, మహమ్మద్ ఇనాయతుల్లా పాల్గొన్నారు.

ప్రయాణికులకు ట్రాఫిక్ ఇక్కట్లు తొలగేదెన్నడో?

నిమ్మకాయల మండీల వద్ద నిలిచిపోయిన వాహనాలు

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక పులివెందుల రోడ్డులోప్రయాణికులకు ట్రాఫిక్ ఇక్కట్లు తప్పడంలేదు. రోడ్డు విస్తరణలో భాగంగా సిమెంటు రోడ్డు పనులు జరుగు తున్నాయి. దీంతో మోటర్ బైకులతోపాటు పెద్ద వాహనాలకు ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. ప్రతి రోజూ పులివెందుల రోడ్డు వైపు వందలాది వాహనాలు తిరుగుతుంటాయి. కొందరు వాహనాలను పార్కు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో అత్యవసర పనుల కోసం వెళ్లేవారు ఇబ్బందులుపడుతున్నారు. వారానికి మూడు రోజులు రైతులు నిమ్మకాయల మండీల వద్దకు నిమ్మకాయలను ఆటోలో తీసుకొని వస్తుంటారు. ఆటోలో ఉన్న నిమ్మకాయలను కిందికి దింపుకుని ఆటోలు కూడా మండీల వద్దే నిలుపుతుండడంతో గంటల కొద్దీ వాహనాలు అటుఇటు నిలిచి పోతున్నాయి. ఆదివారం ఎక్కువగా రైతులు మండీల వద్దకు నిమ్మకాయలను వేసుకొని రావడంతో ట్రాఫిక్ సమస్యతో వాహనాలు నిలిచి పోవడంతో బస్సుల్లో, వాహనాల్లో ఉండే ప్రయాణికులు ఒక పక్క ఎండకు, మరో వైపు దుమ్ముకు అవస్థలు పడ్డారు. ఓ వైపు రోడ్డు పనులు, మరో వైపు నిమ్మకాయల మండీ వద్ద అడ్డంగా పెట్టిన వాహనాలతో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం అవుతున్నదని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసు అధికారులు నిమ్మకాయల మండీల వద్ద ట్రాఫిక్ సమస్య లేకుండా చేయాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

సచివాలయం పూర్తయ్యేనా?

వృథాగా ప్రజాధనం..మండిపడుతున్న ప్రజలు..పట్టని అధికారులు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

అర్థాంతరంగా నిలిచిపోయిన సచివాలయ భవనం

పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి వెనుక నిర్మిస్తున్న సచివాలయం నాలుగన్నరేళ్లు పూర్తి కావస్తున్నా.. సచివాలయం పూర్తి కాకపోవడంతో ప్రజలు మండిపడుతున్నారు. పంచాయతీ కార్యాలయ పార్క్‌లో ఉన్న ఓ చిన్న కార్యాలయంలో సచివాలయం ఏర్పాటు చేసుకొన్నా.. చిన్న గదులు ఉండడంతో ఉద్యోగులు అవస్థలు పడుతుండడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. త్వరలో ఎన్నికల కోడ్ రానున్న నేపథ్యంలో అర్థాంతరంగా నిలిచిపోయిన సచివాలయ భవనాన్ని చూసి ప్రజా ధానాన్ని వృథా చేస్తున్నారంటూ పలువురు అధికారులు, కాంట్రాక్టర్‌పై మండిపడుతున్నారు. సచివాలయ నిర్మాణం పూర్తి చేయకపోవడంతో అధికారులు పట్టించుకోకుండా నిద్రమత్తులో జోగుతున్నారనే ఆరోపణలు అనేకం వినపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సచివాలయ నిర్మాణం పూర్తి చేస్తారో లేదో అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

నృత్యాలు చేస్తున్న చిన్నారులు

అలరించిన విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు

ప్రజాశక్తి- పులివెందుల రూరల్

పులివెందుల శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప సహకారంతో మాస్టర్ సూర్య, సూర్య డ్యాన్స్ అకాడమీ, మదనపల్లి వారి శిష్య బృందంచే జానపద, వెస్ట్రన్ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప, నృత్య శిక్షకుడు సూర్య కుమార్, ఎఒ సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం

ప్రజాశక్తి - మైదుకూరు

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవం మైదుకూరులో ఆదివారం ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి ప్రసాద్ గుప్తా ఆధ్వర్యంలో అమ్మవారి శాలలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం నుండి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, చతుర్వేద పారాయణం వంటి విశేష పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి చరిత్రకు ప్రతికగా ఐదు మంది ఆర్యవైశ్య అమ్మాయిలను అమ్మవారి ప్రతిరూపంగా వేషాలు వేయించి వారితో పూజలు చేయించారు. ఆర్యవైశ్య కమిటీ సభ్యులు ఎలిశెట్టి ప్రసాద్, దొంతు వెంకట సుబ్బయ్య, పెండేకంటి సంజీవ్ కుమార్, పబ్బతి గోపాల్, దరిశా సునీల్, మిట్ట సురేష్, మల్లిపెద్ది హరినాథ్,మహిళ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రామాలయం శంకుస్థాపనలో 'పుట్టా'

ప్రజాశక్తి - దువ్వూరు

ఎర్రబల్లి గ్రామపంచాయతీ పరిధి గోపులాపురం గ్రామంలో ఆదివారం టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ శ్రీ సీతారామాలయ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సుధాకర్ యాదవ్‌ను పూల మాలతో సత్కరించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోరెడ్డి వెంకట రమణారెడ్డి, రాంబాబు, పొలిమేర రవీంద్రరెడ్డి, తాహిర్ హు స్సేన్, అందే శ్రీనివాసులు, మధుసూదన్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైదుకూరు : తెలుగుదేశం పార్టీ మైదుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆదివారం మైదుకూరు మున్సిపాలిటీ 20వ వార్డు కోనాయపల్లి గ్రామంలో గురప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ధనపాల జగన్, అన్నవరం సుధాకర్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, వెంకటేష్, నాగ మునయ్య, ఆకుల కిష్టయ్య, మేకల బాబు, ధనపాల రవి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శేషవాహనంపై స్వామివారిని ఊరేగిస్తున్న అర్చకులు

వైభవంగా వార్షిక బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

మండలంలోని కోసవారిపల్లెలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయంలో మూడు రోజులుగా వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. టిడిపి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్వామివారికి శేష వాహనంపై ప్రత్యేక అలంకరణ చేశారు. ఉప ప్రధాన అర్చకులు కృష్ణ ప్రసాద్ భట్టార్, అర్చకులు రమేష్‌బాబు, వేద పండితులు సాంప్రదాయబద్ధంగా స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులకు స్వామివారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలను అందించారు. రాత్రి హరికథ, పలు రకాల సాంస్కృతిక కార్యక్ర మాలతో భక్తులను అలరింప జేశాయి. కార్యక్ర మంలో డిప్యూటీ ఇఒ వరలక్ష్మి, ఎఇఒ గోపీనాథ్, ఇన్స్‌స్పెక్టర్ దీక్షిత్ కుమార్ పాల్గొన్నారు.

విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్ర స్థాయికి ఎం.షర్మి ఎంపిక

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

కేంద్ర ప్రభుత్వ విద్యా వైజ్ఞానిక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 10,11 తేదీల్లో వైఎస్ఆర్ జిల్లా బద్వేలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి 'ఇన్‌స్పైర్ అవార్డ్స్ విద్యా వైజ్ఞానిక ప్రదర్శన'లో పులివెందుల శ్రీ విద్యాధరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 9వ తరగతి విద్యార్థి ఎం.షర్మి ప్రదర్శించిన వైజ్ఞానిక నమూనాకు జిల్లాస్థాయి మొదటి బహుమతి లభించింది. మార్చి మొదటి వారంలో చిత్తూరు నగరంలో జరగబోయే రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైంది. కడప ఆర్‌జెడి రాఘవరెడ్డి సారథ్యంలో ప్రారంభమైన బహుమతి ప్రదాన కార్యక్రమంలో ఎం.షర్మి తన మొదటి బహుమతి, మొమెంటో కడప జిల్లా సమగ్రశిక్షా ప్రాజెక్ట్ అధికారి ఎ.ప్రభాకర్‌రెడ్డి చేతులమీదుగా అందుకున్నది. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఎం.షర్మిని పాఠశాల కరస్పాండెంట్ పి.నాగరాజు, సిఇఒ డి.భానుప్రకాష్, ప్రిన్సిపల్ జాకీర్ హుస్సేన్, ఉపాధ్యాయులు అభినందించారు.

వైసిపిలో పలు కుటుంబాలు చేరిక

పజాశక్తి - ప్రొద్దుటూరు/ ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

మండలంలోని కొత్తపల్లి పంచాయతీ పరిధిలో మత్స్యకాలనీలోని ఎన్జీఓ కాలనీ లారీ ఓనర్స్ అసోసియేషన్ సెక్రటరీ వేంపల్లి సురేంద్రనాథ్‌రెడ్డి(సూరి), ఆయన అనుచరులు దాదాపు 300 కుటుంబాలు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరాయి. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో రాష్ట్రంలోని 5.70 కోట్ల మందికి ఏదో విధంగా మేలు జరిగిందన్నారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. ఆయా సామాజిక వర్గాలు తమకు ఈ ప్రభుత్వంలో మేలు జరిగిందా లేదా అనే విషయాన్ని గమనించాలని కోరారు. ప్రతి విషయంలోనూ జవాబుదారితనంతో, అవినీతి రహితంగా, పారదర్శకంగా, జనరంజక పాలన సాగుతోందని తెలిపారు. కొత్తపల్లి పంచాయతీ కూడా వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాతనే అభివృద్ధి చెందిందన్నారు. సూరి చేరికతో కొత్తపల్లి పంచాయతీలో వైసిపి బలం పెరుగుతుందని తెలిపారు. 2024 ఎన్నికల్లో వైసిపి మెజార్టీ పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారురెడ్డి, ఎంపిపి శేఖర్ యాదవ్, వైసిపి సీనియర్ నాయకుడు కొవ్వూరు రమేష్‌రెడ్డి, జిల్లా జెసిఎస్ కో-ఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, కౌన్సిలర్లు వరికూటి ఓబుల్‌రెడ్డి, గరిశపాటి లక్ష్మీదేవి,ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

ఎన్నికల సమరానికి సిద్ధం కావాలి

ఎర్రగుంట్ల: 2019 ఎన్నికల ముందు చేసిన ప్రతి హామీని నెరవేర్చి, బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్య మంత్రిని చేసుకునేందుకు రాను న్న ఎన్నికల సమరానికి ప్రతి ఒక్క రూ సిద్ధం కావాలని జడ్పిటిసి తమ్మిశెట్టి బాలయ్య పిలుపునిచ్చారు. ఆదివారం ఎర్రగుంట్లలోని తన కార్యాల యంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగనన్న బాధ్య తలు చేపట్టినప్పటి నుండి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని వైసిపి నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా ప్రతినిధులకు సూచించారు. రాష్ట్రంలో జగనన్న పాలన సంక్షేమానికి, అభివృద్ధికి చిరునామాగా నిలిచిందని పేర్కొన్నారు. సమావేశంలో వైసిపి నాయకుడు సత్తార్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

కర్ణాటక మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నిందితుడి అరెస్టును చూపుతున్న పోలీసులు

అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న నింది తుడిని పోలీసులు అరెస్టు చేశారు. సిఐ సూర్య నారాయణ తెలిపిన వివరాల మేరకు.. అక్రమ కర్ణాటక మద్యం తరలింపుపై అందిన ముందస్తు సమాచారం మేరకు తమ సిబ్బందితో కలసి దాడులు నిర్వహించామన్నారు. బడికాయలపల్లి పంచాయతీ, బార్డర్ చెక్ పోస్ట్ వద్ద కర్ణాటక రాష్ట్రం, కోలార్ జిల్లా, లక్ష్మీపురలో నివాసమున్న ఎల్.నారాయణ స్వామి కుమారుడు వాహనంలో 90 ఎం.ఎల్.పరిమాణం కలిగిన 96 మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు, అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని వెల్లడించారు.

వరకట్నం వేధింపులపై కేసు నమోదు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

వరకట్నం కోసం భర్త,అత్త,మామలు వేధిస్తున్నారని మండలంలోని బయప్పగారిపల్లి పంచాయతీ గుట్టమీద దళితవాడకు చెందిన డి.రెడ్డెప్ప కుమార్తె డి.రేణుక పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి కథనం మేరకు.. ములకలచెరువు మండలం,నాయనచెరువు గ్రామంలో నివాసమున్న కె.వేమన్న కుమారుడు శ్రీనివాసులుతో పెద్దల సమక్షంలో ఫిబ్రవరి 16,2023న శ్రీఅమర నారాయణస్వామిగుడిలో వివాహమైందని, వివాహ సమయంలో రూ.5లక్షలు కట్నం, బంగారు ఆభరణాలు పెట్టినట్లు తెలిపారు. తరువాత కొంత కాలం తమ సంసారం సజావుగా సాగిందని అన్నారు. నాలుగు నెలల నుంచి తన భర్త శ్రీనివాసులు, బావ గంగరాజు, అతని భార్య గంగులమ్మ, ఆడబిడ్డ ఈశ్వరమ్మ, ఈరప్పలు కలిసి అదనపుకట్నం తీసుకొని రావాలని, మానసికంగా,శారీరకంగా వేదిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సూర్యనారాయణ తెలిపారు.

ఐదుగురు పేకాట రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

రహస్యంగా జూదమాడుతున్న ఐదుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసినటు సిఐ ఎన్.సూర్య నారాయణ తెలిపారు. మండలంలో పేకాట ఆడుతున్నట్లు అందిన సమాచారంతో తన సిబ్బందితో మండల పరిధిలోని ఊజార్లపల్లి గ్రామం సమీపంలో గల కంపచెట్ల ప్రక్కన సోంపాళ్యం వెంకటరమణ, డి.చంద్రశేఖర్ రెడ్డి, దేరంగుల ఓబులేష్, గోగుల ఎర్రప్ప, గుండిగుల ఉత్తన్న అనే ఐదుగురు బహిరంగ ప్రదేశంలో జూదం ఆడుతుండగా అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. వారిని అరెస్టు చేసి రూ.2100లు నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

నేడు యథావిధిగా 'జగనన్నకు చెబుదాం'

రాయచోటి : ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి 'జగనన్నకు చెబుదాం - స్పందన' అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యథావిధిగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. ముఖ్యంగా మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో నిర్వహించే స్పందనకు రాగలరని తెలిపారు. స్పందన కార్యక్రమం ప్రారంభానికి ముందు సోమవారం ఉదయం 9.45 గంటలకు అధికారులతో స్పందన పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. స్పందనకు సంబంధించి ఎస్ఎల్ఎ పరిధి దాటిన దరఖాస్తులు అన్నింటిని వెంటనే పరిష్కరించి పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై కూడా సమీక్షిస్తామన్నారు. అధికారులతో సహా స్పందనలో పాల్గొనే ప్రతి ఒక్కరూ కొవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు.

ప్రజా సమస్యలు పెరిగిపోయాయి

పౌర హక్కుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక చంద్రశేఖర్

ప్రజాశక్తి-రాయచోటి

రాష్ట్రంలో ప్రజా సమస్యలు పెరిగిపోయాయని పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక రాయచోటి ఎన్‌జిఒ హోమ్‌లో పౌర హక్కుల సంఘం ఉమ్మడి కడప జిల్లా 11వ మహాసభలు జిల్లా కార్యదర్శి ఆర్. రవిశంకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ 50 వసంతాల హక్కుల ఉద్యమ ప్రస్థానం గురించి ప్రసంగించారు. 1970 లలో శ్రీకాకుళం రైతాంగ పోరాటాల వల్ల రాష్ట్రం అట్టుడికి పోయిందని, అప్పటి ముఖ్యమంత్రి ప్రభుత్వం ఉద్యమకారులపై హింసను ప్రయోగించి ఎన్‌కౌంటర్లకు పాల్పడిందని వాపోయారు. ఈ నేపథ్యంలో 1973 డిసెంబర్ 23న గుంటూరులో శ్రీశ్రీ అధ్యక్షతన పౌరహక్కుల సంఘం ఏర్పాటు ఆవిర్భవించిందని చెప్పారు. మొదట్లో ప్రభుత్వం ప్రజలపై సాగిస్తున్న ధమన కాండ నిరసిస్తూ సంస్థ విస్తృత సమస్యలపై పోరాటాలు చేసింది అన్నారు. ఈ క్రమంలోనే రాజ్యం, హిందూ మతోన్మాదుల దాడులలో సంస్థ ఆరుగురు నాయకులను కోల్పోయిందని చెప్పారు. ప్రభుత్వం రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా చట్టబద్ధ పాలన చేయడం లేదని వాపోయారు. చట్టం ఉన్నది కేవలం భూస్వామ్య, పెట్టుబడిదారి, పాలకులకు మాత్రమేనని, పేదలకు ఏమాత్రం కాదని పేర్కొన్నారు. ఉన్నవారికి అనుకూలంగా ప్రభుత్వ పని చేస్తున్నాయని ఆయన విమర్శించారు విరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి. వరలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వాలు ఏమాత్రమూ ప్రజా సమస్యలు తీర్చ లేదని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రశ్నిస్తే వారిపై దాడులకు పాల్పడుతూ భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా దాడి చేస్తూ వారిని అణిచివేస్తున్నారని పేర్కొన్నారు. సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి సి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తే వాటిని ఉక్కుపాదంతో అణచివేస్తున్నారని చెప్పారు. బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ పదేళ్ల కాలంలో దేశంలో అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారుని తెలిపారు. మహాసభలలో పౌర హక్కుల సంఘం నాయకులు మనోహర్ రెడ్డి, సురేష్, రవిశంకర్, రెడ్డయ్య ,పుల్లయ్య చైతన్య మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు పద్మ, జిల్లా కార్యదర్శి ఝాన్సీ లక్ష్మి, దళిత హక్కులపోరాట సమితి నాయకులు సుధీర్, సిపిఐ నాయకులు విశ్వ నాథనాయక్, భారతీయ అంబేద్కర్ సేన పల్లం తాతయ్య, దళిత మిత్ర నాయకులు శంకం ́య్య, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక : జిల్లా నుతన ప్రధాన కార్యదర్శిగా ఆర్.రవిశంకర్, జిల్లా అధ్యక్షులుగా యం.సురేష్, ఉపాధ్యక్షులుగా పి. రెడ్డయ్య, కోశాధికారి కె.మనోహర్ రెడ్డి సంయుక్త కార్యదర్శి యం. రవిశంకర్, కార్యవర్గ సభ్యులుగా యస్ .పుల్లయ్య, వి.మనెమ్మ,సి.వెంకటేశ్వర్లు ఎన్నుకున్నారు.

మాట్లాడుతున్న పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుక చంద్రశేఖర్

మైనార్టీల సంక్షేమమే లక్ష్యం

జిల్లా మైనార్టీల సంక్షేమ శాఖ అధికారి షేక్ ఇమ్రాన్

ప్రజాశక్తి- రాయచోటి

జిల్లాలోని మైనార్టీలందరికీ అందుబాటులో ఉండి వారికి సంక్షేమం అందించడమే తమ లక్ష్యమని జిల్లా మైనార్టీల సంక్షేమ శాఖ అధికారి షేక్. ఇమ్రాన్ పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో మైనార్టీలకు రాష్ట్ర ప్రభుత్వం విద్య, సంక్షేమ పథకాలను ఎలా అందించాలో ప్రజాశక్తికి ఇచ్చిన ముఖా ముఖిలో ఆయన వివరించారు.

ముఖా ముఖి..

మైనార్టీ వెల్ఫేర్ స్కీమ్ వివరాలు తెలపండి?

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న విదేశీ విద్యా దీవన అందిస్తున్నాం. మైనార్టీలకు వ్యక్తిగత రుణాలను కూడా మంజూరు చేస్తున్నాం. పౌర సరఫరా శాఖ అందిస్తున్న నిత్యావసర సరుకులు లబ్ధిదారులు అందించడానికి ప్రత్యేక వాహనలను 90 శాతం సబ్సిడీతో అందిస్తున్నాం. వీటి ఖరీదు రూ.5.80 లక్షలు అవుతుంది. దీని వల్ల మైనార్టీలకు కుటుంబాలను పోషించుకునే అవకాశం కలుగుతుంది. వైఎస్ఆర్ చేయూత ద్వారా 45 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు వయసు కలిగిన మహిళలకు రుణాలను అందిస్తున్నాం. ప్రతి సంవత్సరమూ రూ. 18 వేల రూపాయలు అందజేస్తున్నాం.

మైనార్టీల విద్యార్థులకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు?

జిల్లాలోని రాజంపేట మండలలో ఇంటర్, ఆపై తరగతులు చదువుతున్న పేద మైనారిటీ విద్యార్థుల కోసం పోస్ట్ మెట్రిక్ హాస్టల్ బాలుర, బాలికలకు భోజన వసతి ప్రభుత్వ ఆదేశాల మేరకు కాస్మోటిక్ చార్జీలను అందజేస్తున్నాం.

కేంద్రం ప్రభుత్వం ఎలాంటి స్కీములు మంజూరు చేస్తుంది?

నేషనల్ స్కాలర్‌షిప్ ప్రోగ్రాం (ఎన్ఎస్‌పి) ద్వారా 9,10 తరగతి చదువుతున్న పేద మైనార్టీ విద్యార్థులకు ప్రిమెట్రిక్ స్కాలర్‌షిప్ ద్వారా రూ. 1000 ఖాతాకు జమ చేస్తున్నాం. నేషనల్ ఇంటర్ ఆపై చదువుతున్న పేద మైనార్టీల విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ ద్వారా రూ. 5 వేలు ఖాతాకు జమ చేస్తున్నాం. ట మెరిట్ కం మీన్స్ స్కీంలో ప్రొఫెషనల్ కోర్స్ చదువుతున్న మైనారిటీ విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్‌షిప్ ద్వారా రూ.20 వేల రూపాయలు ఖాతాకు జమ చేస్తున్నాం. బేగం హజరత్ మహల్ నేషనల్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ కింద పేద విద్యార్థులకు 9వ తరగతి నుండి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు రూ. 6వేలు ఖాతాకు జమ చేస్తున్నాం.

సిబ్బంది కొరత ఏమైనా ఉందా?

ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలను పర్యవేక్షిస్తున్నాం.అన్నమయ్య జిల్లా నూతనంగా ఏర్పాటయింది. దీని కారణంగా సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ఉన్న సిబ్బంది తోనే విధులను నిర్వహిస్తున్నాం.

మైనార్టీలకు సూచనలు, సలహాలు ఇవ్వాలనుకుంటున్నారా?

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలి. మైనార్టీలందరూ తమ పిల్లలను చదువుకునే విధంగా ప్రయత్నం చేయాలి. విద్యతోనే మైనార్టీలకు భవిష్యత్తు ఉంటుంది.

'ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటానికి సిద్ధం'

ప్రజాశక్తి-పీలేరు

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ పోరాటాలకు సిద్ధం కావాలని ఎపిటిఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం పీలేరు ప్రధాన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిటిఎఫ్ రాష్ట్ర అదనపు కార్యదర్శి చెంగల్రాయ మందడి మాట్లాడుతూ ఐదేళ్ళుగా ప్రభుత్వం ఉపాధ్యాయుల వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ, తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోందని, ఆర్థిక పరమైన అంశాల్లో తీవ్ర నష్టం కలిగిస్తోందని తెలిపారు. అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మహ్మద్ ఇలియాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ రద్దు, ఒపిఎస్ పునరుద్ధరణ విస్మరించడం తగదన్నారు. ఇక ముందు ఒపిఎస్ పునరుద్ధరణకై ఉద్యమం చేయడమే శరణ్యమని వ్యాఖ్యానించారు. సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధి అని పైకి చెబుతూనే 117 జీవోతో విద్యా రంగానికి తీరని నష్టం చేస్తోందని, ఇలాంటి వ్యతిరేక విధానాలను సంఘాలు సంఘటితంగా అడ్డుకుందామని పిలుపునిచ్చారు. ఎన్నికల్లోగా ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే త్వరలో పోరాట కార్యచరణ ప్రకటిస్తామని సదస్సు తీర్మానించింది. జిపిఎస్ రద్దు, ఒపిఎస్ పునరుద్ధరణ, సంఘాలు, ఉపాధ్యాయులపై ప్రభుత్వ వ్యతిరేక ధోరణి, బోధనేతర పనులతో విద్యార్థులకు జరుగుతున్న నష్టాల గురించి సుదీర్ఘ చర్చించారు. సంఘ విస్తరణకై మండల, జిల్లా స్థాయిలో కార్యవర్గాల నియామకం గురించి రాష్ట్రనాయకులు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాబు, వెంకటముని, సెక్రటరీ సురేష్, కన్వీనర్ రవీంద్ర, చిత్తూరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కిరణ్, ,నాదముని, ఐఫా నాయకులు సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు సురేంద్రరెడ్డి, రవీంద్రరెడ్డి, ఆనంద నాయుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎపిటిఎఫ్ నాయకులు

అంగన్వాడీల పోరాటం చిరస్మరణీయం

అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అంగన్వాడీల పోరాటం చిరస్మరణీయమని కార్మిక వర్గ పోరాటాల చరిత్ర పేజీలలో దీనికి ఒక ముఖ్యమైన స్థానం ఏర్పడిందని అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సుబ్బరావమ్మ పేర్కొన్నారు. ఆదివారం అన్నమయ్య జిల్లాలోని శివ నర్సింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అంగన్వాడీల పోరాటం కార్మికోద్యమ చరిత్రలో ఓ మైలురాయిగా ఆయన అభివర్ణించారు. దేశంలో మోడీ, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అనుసరిస్తున్న విధానాలు ప్రజల మనోభావాలకు భిన్నమైనవని ప్రజాభిప్రాయానికి అనుగుణంగా పరిపాలన లేదని తెలిపారు. సమస్యల నుంచి పక్కదారి మళ్లించడానికి మతం పేరుతో, కులం పేరుతో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. మోడీ ప్రభుత్వ మతోన్మాద విధానాలను రాష్ట్రంలోని తెలుగుదేశం, వైసిపి, జనసేనలు బలపరచడం దురదృష్టకరమని అన్నారు. సృష్టిస్తున్న సంపదను ప్రజలకు కాకుండా కార్పొరేట్ శక్తులకు మళ్ళించడమే ఈ ప్రభుత్వాల అనైతిక చర్యగా ఆయన తెలిపారు. రాష్ట్రంలో 42 రోజులపాటు నిర్వహించిన అంగన్వాడీల సమ్మె నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిందని పోరాడే శక్తులకు బలాన్ని ఇచ్చిందని, పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న నినాదాన్ని ఆచరణ యోగ్యం చేసిందని ప్రశంసించారు. అంగన్వాడీలు జీతాల కోసం పోరాడే సంఘం కాదని సమాజ మార్పుకు దోహదం చేసే సంఘంగా పరిణితి చెందాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన అన్నారు. రానున్న రోజులలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల పరిష్కారానికి అంగన్వాడీ కార్యకర్తలు నాయకత్వం వహించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు పి. శ్రీనివాసులు సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సి. హెచ్. చంద్రశేఖర్, ఎ. రామాంజులు, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.. శ్రీలక్ష్మి పి. రాజేశ్వరి, గంగ విజయ నాగమణి, సుమలత, అరుణ, పార్వ, రైతు సంఘం రామచంద్ర హమిలీతో పాటు అన్ని ప్రాజెక్టుల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-నందలూరు

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిమ్ శిక్షకుడు బూదేల ప్రభాకర్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర మదర్ ల్యాండ్ విక్టరీ స్కౌట్ గ్రూప్ 25వ వార్షికోత్సవం పురష్కరించుకొని ఆది వారం యువతకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం ఈ పోటీలకు వేదిక అయింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడలలో కూడా మంచి నైపుణ్యం ప్రదర్శించి, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఉత్కంఠ భరితంగా సాగిన కబడి పోటీల్లో నందలూరు వైట్ క్యాట్ టీం విజేతగా నిలచి ప్రథమ బహుమతి, నాగిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కబడ్డీ టీం ద్వితీయ బహుమతి కైవసం చేసుకు న్నారు. రాజంపేట నియోజకవర్గం జనసేన నాయకులు యల్లటూరు శ్రీని వాసరాజు, ప్రథమ బహుమతిని దివంగత భూదేల వెంకటయ్య, బూదెల సుబ్బమ్మ జ్ఞాపకార్థం ద్వితీయ బహుమతిని కుమారుడు బూదెల ప్రభాకర్ అందిచారు. కార్యక్రమంలో స్వర్ణాంధ్ర సంస్థ అధ్యక్షులు వేపగుంట సామ్రాజ్, సీనియర్ క్రీడాకారులు పల్లె గ్రీస్మంత్ రెడ్డి, ముమ్మిడిశెట్టి సుధాకర్ . స్కౌట్ గ్రూప్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

'యాత్ర' డైరెక్టర్‌కు భూమిని కేటాయించడం దారుణం

సమావేశంలో మాట్లాడుతున్న గంగారపు రామదాస్

ప్రజాశక్తి-మదనపల్లి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డికి, ఎంపీ మిథున్ రెడ్డికీ, కొత్తగా ఇన్‌ఛార్జిగా నియమితులైన మిత్రుడు నిస్సార్ అహ్మద్‌కు సమాజం పట్ల, ప్రజల పట్ల, చట్టాల పట్ల ఏ మాత్రం గౌరవం లేదనడానికి.. ఇటీవల యాత్ర-2 చిత్రానికి దర్శకత్వం వహించిన మహి కీ హార్సిలీహిల్స్ లో రెండు ఎకరాల భూమిని కేటాయించడమేనని జనసేన రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి పేర్కొన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో జగన్మోహన్ రెడ్డి సినిమా తీయడం అది కూడా ఆయనకీ అనుకూలం ఉండటం జగన్మోహన్ రెడ్డి జైలులో ఉన్నప్పుడు పార్టీని కాపాడటానికి చెల్లెలు షర్మిల పాదయాత్ర చేసిన సందర్భాలు కానీ, బాబాయ్ హత్య గురించి కానీ సినిమా లో లేవని తెలియజేశారు. ఈ సినిమా వల్ల లబ్ది పొందిన సినిమా డైరెక్టర్‌కు హార్సిలీహిల్స్‌లో రెండు ఎకరాల భూమి కేటాయించాలని ముఖ్యమంత్రి అఘమేఘాల మీద సిఫారస్సు చేయడం శోచనీయమన్నారు. జగన్మోహన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే, ప్రభుత్వం పాలన మీద పట్టు ఉంటే హార్సిలిహిల్స్ కోపరేటివ్ సొసైటీ నుంచి చట్ట బద్దంగా తమకు ఇచ్చిన ప్లాట్ హైకోర్టు ఆర్డర్స్ ద్వారా సొసైటీ సభ్యులకు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, పట్టణ ప్రధాన కార్యదర్శి కావలి రెడ్డెమ్మ, సరోజ, రూరల్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర, రామసముద్రం మండలం ఉపాధ్యక్షులు గడ్డం లక్ష్మిపతి, రూరల్ మండలం అధ్యక్షులు గ్రానైట్ బాబు,పవన్ శంకర, పురం నగేష్, అర్జున, ఫాజీల్, నారాయణ స్వామి, నాగరాజు, అఫ్రోజ్,జనార్దన్, బండి చరణ్, జంగాల గౌతమ్ పాల్గొన్నారు.

కరపత్రాలు పంచుతున్న యల్లటూరు శ్రీనివాసరాజు

'యల్లటూరు' ప్రచారం ముమ్మరం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పట్టణంలోని ప్రతిఇంటికి జనసేన పార్టీ సిద్దాంతాలు, ఎన్నికలగుర్తు 'గాజు గ్లాస్' ను వివరిస్తూ రాజంపేట జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆదివారం పట్టణంలోని యస్.వి నగర్, కృష్ణా నగర్, ఆర్ఎస్ రోడ్డులలో జనసేన నాయకులు, జనసైనికులతో కలిసి గడపగడపకు తిరిగి జనసేన పార్టీ సిద్ధాంతాలు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, మాజీ జడ్‌పిటిసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, నాసరా?న్, పివిఆర్ కుమార్, పత్తి నారాయణ, అల్లం సుబ్రహ్మణ్యం, కె.ఆర్, మౌల, వీరయ్య, సాయిరాజు, రమణ, వీరమహిళలు సుహాసిని, ల చెంగమ్మ, నూరి, స్నేహలత, మౌనిక, లోల, అరుణ పాల్గొన్నారు

వైఎస్ షర్మిలను కలిసిన శ్రీనాథ్

రాజంపేట అర్బన్ : చిత్తూరు జిల్లా నగిరిలో పిసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలరెడ్డిని కాంగ్రెస్ పార్టీ పిసిసి కార్యవర్గ సభ్యులు అత్తింజేరి శ్రీనాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజంపేట నియోజకవర్గంలోని పలు రాజకీయ అంశాలు చర్చించినట్లు శ్రీనాథ్ తెలియజేశారు.

రాందాస్ చౌదరిని కలిసిన ముకరంచాన్

ఆదివారం మదనపల్లి జనసేన పార్టీ నాయకులు, పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు రాందాస్ చౌదరిని జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇన్‌ఛార్జి, రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ ముకరం చాన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. రానున్న రోజుల్లో రాజంపేట పార్లమెంటు అంశమై ముస్లిం మైనారిటీలకు సంబంధించిన విషయాలపై చర్చించారు. రాజంపేట పార్లమెంట్ పరిధిలో చాంద్‌కు వచ్చిన ఓటు శాతాన్ని, ముస్లిం మైనార్టీల ప్రాబల్యాన్ని మరింత పెంచే విధంగా జనసేన పార్టీ అధినాయకులు త్వరలో సూచనలు చేయబోతున్నారని ముకరమ్‌చాన్ వివరించారు.

సీనియర్ మెంబర్‌గా 'మిట్స్' అధ్యాపకుడు

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లె సమీపంలో గల మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇసిఇ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ సి.కుమార్‌కు ఐఇఇఇలో సీనియర్ మెంబర్‌గా గుర్తింపు లభించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పరిశోధన సంస్థ ఐఇఇఇ ద్వారా ఇంజినీరింగ్ టెక్నాలజీ విభాగాలలో జరుగుతున్న పరిశోధలను బాహ్య ప్రపంచానికి తెలియజేయుటకు ఇంతకు ముందు జరిగిన పరిశోదలను కొత్తగా పరిశోధన చేయాలనుకునే వారికి ఇది ఒక మంచి అవకాశమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పరిశోధలను చేయాలకున్న అధ్యాపకులక రీసెర్చ్ స్కాలర్స్ ఐఇఇఇ ప్రామాణికమైనదిగా పరిగణింపబడుతుందని తెలిపారు. కుమార్‌ను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

కుమార్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్ యువరాజ్

రాజ్యాంగ నిర్మాతను అవమానించడం తగదు

రాజంపేట అర్బన్ : పులివెందుల పాత బస్టాండ్ దగ్గర వైఎస్ఆర్ విగ్రహం పాదాల వద్ద రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పెట్టి వైసిపి నాయకులు తీవ్రంగా అవమానించారని టిడిపి ఎస్సి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం ఆయన టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వెంటనే విగ్రహం తొలగించి తప్పును సరిదిద్దుకోకపోతే వైఎస్ఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేస్తామని హెచ్చరించారు.

ప్రశాంతంగా ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రారంభం

రాయచోటి : అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లావ్యాప్తంగా పరీక్ష కేంద్రాలను 44 సెంటర్లను ఏర్పాటు చేశారు. 1520 మంది విద్యార్థులు ఉండగా 1469 మంది విద్యార్థులు హాజరయ్యారు. 59 మంది గైర్హాజరయ్యారు. విద్యార్థులకు ప్రాక్టికల్స్ సెంటర్ల వద్ద విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి కృష్ణయ్య తెలిపారు.

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ముస్లిం మైనార్టీ నాయకులు

23 నుంచి ఉరుసు ఉత్సవాలు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ఈ నెల 23 నుంచి మూడు రోజుల పాటు స్థానిక హజరత్ ఖ్వాజాపీర్ మస్తాన్‌వలి దర్గాలో నిర్వహించే ఉరుసు ఉత్సవాల్లో పాల్గొనాలని ముస్లిం మైనార్టీ నాయకులు పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని ఆహ్వానించారు. వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆఘా మొహియుద్దిన్, దర్గా కమిటీ అధ్యక్షులు సందాని ఆదివారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఎపి ఎండిసి డైరెక్టర్ హరీష్ రెడ్డిని కలుసుకొని, దుశ్శాలవతో సన్మానించారు. 23న గంధం, ముషాయిరా, 24న ఉరుసు, ఖవాలీ, 25న తహలీల్ ఫాతెహా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హిందూ క్రైస్తవ ముస్లిములు పాల్గొని, ఉరుసు ఉత్సవాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో మైనార్టీలు చికెన్‌మస్తాన్, షాహెద్, సాధిక్, సైపుల్లా, జబ్బార్, బబ్లూపాల్గొన్నారు.

గ్యారంపల్లి పాఠశాలకు ఓ ప్రత్యేకత

ప్రజాశక్తి-పీలేరు

గ్యారంపల్లి పాఠశాల అంటే ఓ ప్రత్యేకత ఉందని, పాఠశాల దశ అంటే ఎవరికైనా గుర్తు ఉండిపోయే ఒక తీపి గుర్తని పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు శ్రీహరి తెలిపారు. ఆదివారం కెవి పల్లి మండలం, జి. కొత్తపల్లి, గ్యారంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001లో విద్యనభ్యసించిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం పూర్వ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలలో చదివిన మీరందరూ ఉన్నత స్థాయిలో ఉండడం మీరు చదువుకున్న పాఠశాలతో పాటు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు ఎంతో గర్వకారణం అని అన్నారు. ఈ కలయిక పాఠశాలలో చదువుకున్న మిగిలిన విద్యార్థులకు స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. మీ అందరి తోడ్పాటు పాఠశాల అభివృద్ధికి చాలా అవసరమని చెప్పారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ గతానుభవాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రస్తుత పాఠశాల చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు